# ప్రేమామయుని పరిచర్య

*Transforming the World by His Love*

July- August 2024 జూలై - ఆగస్టు 2024 మాసపత్రిక సం॥ విరాళము : రూ. 200/-



".... నీ యందు తనకున్న ప్రేమను బట్టి శాంతము వహించి నీయందలి సంతోషముచేత ఆయన హర్షించును." జఫన్యా 3:17.



# శ్రీమతి. మార్గరేట్ స్థిరా గారి ప్రార్థనల ద్వారా ప్రభువు చేసిన అద్భుతములు.

## పెద్ద కణితి ఆశ్చర్యకరంగా వెళ్లిపోయింది.



జనవరి మాసములో ఆరోగ్యము సరిగా లేనందున ఎంతో శ్రమపడ్డాను. దగ్గినప్పుడు రక్తము వచ్చేది. వైద్య పరీక్ష చేయించుకొన్నప్పుడు, కణితి వుందని డాక్టర్లు చెప్పారు. ఇంతకు మునుపు మా తల్లిగారు కూడ ఈ లాంటి క్యాన్సర్ వ్యాధితో చనిపోయారు.అందువల్ల నాకు ఎంతో భయంవేసింది.

కానీ "ఏ తెగులు నీ గుడారమును సమీపంచదు." అనే దేవుని వాగ్దానము నాకున్నది.

కవిత అనే ఒక సహోదరి వెంట నేను కూడ తిరుచ్చిలో నిర్వహించబడిన 'అద్భుత కుటుంబ ఆశీర్వాద కూడిక' కు హాజరైయ్యాను. ఆ సమయములో నాకు జ్వరము వున్నింది. శ్రీమతి.మార్గరేట్ స్థిరా అమ్మగారు నా తలమీద చేతులుంచి నా కొరకు ప్రార్థించారు. తరువాత ఇంటికి వెళ్ళిపోయాను.

ఇంటికి వెళ్ళిన తరువాత నాకు దగ్గు విపరీతంగా వచ్చింది, దగ్గుతూ వుండగా నోటిలో నుండి పెద్ద కణితి బయటికి వచ్చి క్రింద పడిపోయింది. వెంటనే జ్వరము వెళ్ళిపోయింది. నొప్పి కూడ వెళ్ళిపోయింది. చాలా కాలము తరువాత నేను సుఖంగా నిద్రపోయాను.

నన్ను స్వస్థపరచిన ప్రభువుకు కోట్ల కధికమైన స్తుతులు చెల్లించుకొను చున్నాను.నా కొరకు భారముగా ప్రార్థించిన అమ్మగారికి కృతజ్ఞతలు తెలియచేసికొనుచున్నాను.

– శ్రీమతి. మహేశ్వరి. తిరుచ్చి.


సరికొత్త కార్యక్రమాలు

' డైలి మెరకల్ '

ప్రతిరోజు ఉదయం 5 గం॥

Ministry of Jesus



ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి
ప్రేమామయుని పరిచర్య
' డైలి మెరకల్ ' కార్యక్రమాన్ని
చూడవచ్చును.

# ప్రేమామయుని పరిచర్య

## సంపాదకురాలి కలము నుండి....



ప్రభువైన యేసుక్రీస్తు నామమందు ప్రియమైన వారలారా! ఈ పత్రికను చదువు చున్న వారికి, మరియు పాలిభాగస్తులైన వారికందరికి నా యొక్క ప్రేమపూర్వక శుభాకాంక్షలు తెలియచేయు చున్నాను.

"యెహోవా, విస్తారమైన సైన్యము చేతిలో ఓడిపోకుండ బలములేనివారికి సహాయము చేయుటకు నీకన్న ఎవ్వరును లేరు." **2.దినవృత్తా 14:11.** ఈ లోకములో బలవంతులైన వారు దేవుని దృష్టిలో ఎంతమాత్రము ఎన్నికైనవారు కాదు. అదే ప్రకారము ఈ లోకము దృష్టిలో ఎంతమాత్రము ఎన్నికలేని వారు ప్రభువు దృష్టిలో ఎంతో విలువైనవారుగా వున్నారు. కావున ప్రభువు ఎవ్వరికైనను సహాయము చేయుటకు శక్తిగలవాడని మరచిపోకూడదు.

ప్రత్యేకముగా నేను మీ పిల్లలగురించి మరియు మీ మనుమరాళ్ళు, మనవళ్ళ గురించి ప్రార్థిస్తున్నాను, వారు చదువులో దేవుడు వారికి మంచి జ్ఞానమును దయచేసి మంచి క్రమశిక్షణ గలజీవితమును దయచేయాలని, ప్రభువు వారి ప్రతి అక్కర తీర్చాలని ప్రార్థించుచున్నాను.

జూన్ మాసములో జరిగిన అన్ని కూడికలను ఆశీర్వదించారు, జూలై మాసములో జరుగబోయే కూడికలు, కన్యకుమారి, తూత్‌కొడి, బెంగళూర్, వరంగల్, జనగామ్ మరియు తిరుచ్చి ప్రాతంతములలో జరగబోయే కూడికల కొరకు ప్రార్థించండి, అనేక ఆత్మలు రక్షించబడేలాగున, మరియు రక్షణలోనికి వచ్చి రక్షణ్ణాందము పొందులాగున ప్రార్థించండి. మీ కుటుంబములపక్షాన మీరు ముందుకు వచ్చి ఈలాంటి కూడికలను నిర్వహించటానికి సహాయపడండి. మన కూడికలకు వచ్చిన అనేకులు దయ్యములబారి నుండి వ్యాధులబారినుండి వివిధరకములైన బంధకములనుండి విడుదలపొంది ప్రభువుకు సాక్షులుగా నిలిచియున్నారు. కావున మీరు ఈ కూడికలకు మీకు చేతనైనంత సహాయము

**మాసపత్రిక సంవత్సర చందా గురించిన వివరములు :-**

భారతదేశములో మాసపత్రిక సంవత్సర చందా రూ.200 /-,జీవిత చందా రూ.2,000/-
ఇతర దేశములో వారికి సంవత్సర చందా రూ.1,500/-, జీవిత చందా రూ. 15,000/-

4 గం॥ ప్రార్థన సహాయము కొరకు ఫోన్ నం. 94888 45627
ఉ॥ 9:30 నుండి సా॥ 7:00 వరకు పోన్ ద్వారా సంప్రదించుటకు ఈ నంబర్‌కు కాల్ చేయండి
తెలుగు మరియు హిందీ : 99445 36343. మలయాళం : 94889 32937.

ఈ-మెయిల్ : info@mojindia.org వెబ్‌సైట్ : www.ministryof jesus.in

ADDRESS :- MINISTRY OF JESUS PRARYER CENTER,
10th-cross Street, West Extension, Thillai Nagar, Trichy - 18.

కానుక రూపములో 'ప్రేమామయుని పరిచర్య' కు పంపండి. పరలోకములో మీ కొరకు గొప్ప బహుమానము దాచిపెట్టబడియున్నది, దానిని పొందుకో గలరు.

'ప్రేమామయుని పరిచర్య' వారు యూట్యూబ్ చానల్‌లో ప్రసారము చేస్తున్న 'డైలీ మెరకిల్' 'మెరకిల్ ఈవినింగ్' కార్యక్రమాలను మరచిపోకుండ వీక్షించండి. 'కంఫర్ట్ టి.వి. ' కార్యక్రమాల

సంఖ్య పెరిగేలాగున ఇంకా ఎక్కువ కార్యక్రమాలు ప్రసారం చేసేలాగున మీరందరు ప్రార్థించండి.

నా తల్లిదండ్రులఆరోగ్యము కొరకు ప్రార్థించండి, వారికి దేవుడు మంచి ఆరోగ్యము దయచేయులాగున ప్రతిదినము ప్రార్థించండి.

పరిచర్యలో వేము ఇంకా బలముగా వాడబడేలాగున, అదే విధంగా సంఘాలలో కూడ వాడబడటానికి మా కొరకు ప్రార్థించండి. మా కుమారుడు ఉన్నత చదువు కొరకు అతని ఆరోగ్యము కొరకు ప్రార్థించండి.

**ప్రభువు సేవలో**

**డా॥ జేన్ జాషువా గారు.**

## ఈ మాసము కొరకైన దేవుని వాగ్ధానములు

యాకోబు 1:5, ఫిలిఫీ 4:19, యోహాను 14:26, యెషయా 61:10




**ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి తెలుగు భాషలో ప్రార్థన చేయించుకొనుట కొరకు ఈ నంబరకు ఫోన్ ద్వారా సంప్రదించండి. 99445 36343**

**మరియు వాట్సప్ నం. 9177087860 కు మీ సమస్యను వాట్సప్ చెయ్యండి.**

# ప్రేమ



దైవసందేశము : సహో. జోనాథన్ మోజస్ రాజ్ స్థిరా

ప్రభువైన యేసు క్రీస్తు పరిశుద్ధ నామములో ప్రియమైన దేవుని ప్రజలందరికి ఈ నూతన మాసములో నా యొక్క శుభాకాంక్షలు తెలియచేసికొనుచున్నాను. ఈ నూతన మాసములో మనందరము దేవుని యొక్క ప్రేమను గురించి లోతుగా ధ్యానించాలని నేను ఇష్టపడుతున్నాను, అంతమాత్రమే కాదు ఆయన ప్రేమను గురించి ధ్యానించి సంబరపడదాము.

"నీ దేవుడైన యెహోవా నీ మధ్య ఉన్నాడు; ఆయన శక్తిమంతుడు, ఆయనే మిమ్మును రక్షించును, ఆయన బహు ఆనందముతో నీ యందు సంతోషించును, నీ యందు తనకున్న ప్రేమను బట్టి శాంతము వహించి నీయందలి సంతోషముచేత ఆయన హర్షించును." జెఫన్యా 3:17.

ఈ వాక్యమును గురించి మనము ధ్యానించినట్లయితే ప్రభువు మన జీవితములో వున్న అలజడులను తన ప్రేమచేత నిమ్మళపరుస్తారు. తన ప్రేమతో మన మధ్య ఉదయించి మన జీవితములను రూపాంతపరుస్తారు. ఈ విధంగా మనకు కావలసిన నెమ్మది, ఘనతను, మహిమను ననుగ్రహిస్తారు.

దేవునిప్రేమ అన్నింటిని నూతన పరుస్తుంది. కాబట్టి మనము కలవరపడకూడదు.

## దేవుని ప్రేమ మనలను విడిచిపెట్టదు, మోసపరచదు.

మనము అంత్యకాలములోని చివరి దినములలో వున్నాము. ఈ దినములలో ప్రపంచము పై అపవాది యొక్క అపోల్లుయోను అధికారము చేయుచున్నాడు. అయితే వీడు ఆదికాండములో నుండి మనుష్యులతోనే ప్రయాణము చేస్తున్నాడు. వీడు ఒక ఘటసర్పము, హవ్వను మోదపుచ్చిన వాడు. (ప్రకటన 12:3) "కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరు ఆదిసర్పమైన ఆ మహాఘటసర్పము పడద్రోయబడెను; దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి." (ప్రకటన 12:9) వాని పని ప్రజలను మోసపుచ్చటమే. అనేక మంది ప్రపంచనాయకులను మోసపుచ్చాడు, గొప్పగా రాణించిన సంస్థలను మోసపుచ్చాడు, ప్రపంచము యొక్క ఆర్థిక క్రమమును మోసపుచ్చియున్నాడు. దేవుని సంఘమును మోసపుచ్చియున్నాడు. యుద్ధసైనికులను మోసపుచ్చియున్నాడు, అయితే దేవున్ని నిజముగా ఆయనను ప్రేమించే సంఘమును మోసము చేయలేకపోయాడు. ఈ దినములలో దేవుని పట్ల పరిపూర్ణమైన ప్రేమలేకపోతే అపవాది నిన్ను కూడ మోసపుచ్చుతాడు.

పాతనిబంధన గ్రంథములో ఆదాము దేవునితో నడిచేవాడు, ఆదాము అన్ని జంతువులకు పక్షులకు పేర్లు పెట్టిన వాడు. దేవుడు సమస్త సృష్టిని సృజించిన వాడైనప్పటికిని, తన నివాసస్థలమును విడిచి, చల్లటివేళలో ఆదాము కొరకు వచ్చేవారు. దేవుడు ఆదామును తన స్నేహితునిగా భావించారు.

కానీ ఒక రోజు వచ్చింది, హవ్వ సాతాను చేత మోసపుచ్చబడింది. హవ్వయొక్క అవిధేయత వల్ల భయము

ఆమెను ఆవరించింది. ఇందును బట్టి హవ్వ మరియు ఆదాము దేవుని ప్రేమను, మరియు దేవుని యొక్క సహవాసమును పోగొట్టుకొన్నారు. అపవాది కలిగించిన శోధనలో పడిపోయి దేవుని ప్రేమను పూర్తిగా అర్థము చేసుకొనలేకపోయారు.

యోసేపు తన చిన్నతనము నుండి తన జీవితములో కలిగిన అనేకమైన సంఘటనలను మీరు జ్ఞాపకంచేసుకోవాలి. తన యజమానురాలి చెడుప్రవర్త నవల్ల ఎంతగనో వేధించబడిండు. ఆదికాండము చదివినప్పుడు దేవుడు యోసేపుకుతోడై వుండెనని, మనము చదువుతాము. దేవుడు యోసేపు సహవాసమును ప్రేమించారు, అదే విధంగా యోసేపు కూడ మనస్ఫూర్తిగా దేవుని సహవాసమును ప్రేమించాడు అందుచేత శత్రువు యొక్క కుట్రలు కుతంత్రములనుండి విడిపించబడ్డాడు. యోసేపు ఏ పాపము చేయలేదు, ఎవ్వరిచేత మోసపుచ్చబడలేదు. అందుచేతనే తన సహోదరులుతో ఈ విధంగా అంటున్నాడు, "మీరు నాకు కీడుచేయ నుద్దేశించిరి గాని నేటి దినమున జరుగునట్లు అది మేలుకే దేవుడు ఉద్దేశించెను, ". అవును ప్రియులారా ! ఆయనకు ఇష్టులైన వారిని ఇతరులచేత మోసపోవునట్లు ఎవ్వరి చేతికి అప్పగించరు. ఈ దినమున మీరు దేవుని ప్రేమను బట్టి ఉత్సహించిన, మీరు ఎవరిచేత మోసపోకుండ ఆయనే మిమ్మును కాపాడుతారు.

ఇదే మాదిరి సంఘటన క్రొత్తనిబంధనలో కూడ చూడగలము. ముగ్గురు జ్ఞానులు తూర్పు దేశమునుండి బెత్లెహేముకు వచ్చారు. మెస్సయ్యాను చూడక మునుపు, వారికి ముందు నక్షత్రము నడిచి వారికి త్రోవచూపింది. ఆ జ్ఞానులు దేవుని ప్రేమయందు ఎంతో నమ్మకముంచారు, అందుకోసమే ఎంతో విలువైన బహుమానములు తీసికొని వచ్చారు.అందుకు ప్రతిఫలముగా హేరోదు చేతిలోనుండి వారిని కాపాడినారు. నిజమైన ప్రేమ సత్యములోనికి నడిపిస్తుంది. దేవుని ప్రేమను బట్టి ఉత్సహించండి.

మనకు ఒకరిమీద ప్రేమ ఉన్నప్పుడు వానిని చూడాలని అనుకొంటాము.వారితో మాట్లాడాలని అనుకొంటాము. అందుకే ప్రభువు కూడ కీర్తనలు 91:14లో ఈ విధంగా సెలవిస్తున్నారు, "అతడు నన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనతనిని తప్పించెదను.అతడు నా నామము ఎరిగిన వాడు గనుక నేనతనిని ఘనపరిచెదను."

"ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహించబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది." రోమా 5:5. దేవుని ప్రేమ మన హృదయాలలో కుమ్మరించబడినప్పుడు మనము సిగ్గుపరచబడము. కాబట్టి ప్రతి దినము మనము ఆయన ప్రేమను బట్టి ఉత్సహించెదము. ఆదాము మరియు హవ్వ దేవుని ప్రేమను కోల్పోయారు. కానీ జ్ఞానులు మరియు యోసేపు దేవుని ప్రేమను పోగొట్టుకొనలేదు, వారు ఆయనను ప్రేమించి, ఆయన ప్రేమను రుచిచూచి ఉత్సహించారు. ఇట్టి ప్రేమ మనలను ఇతరులతో కలిసి ఆయన ప్రేమను గురించి కొలువ లేనంతగా ఉత్సహించే లాగున చేస్తుంది.

## దేవుని ప్రేమ, మనకు కృపను అనుగ్రహిస్తుంది.

మోషే ప్రేమ కొరకు వెదకిన మనిషి. అతడు ఈజిప్టులోని రాజులఅంత:పురములో పెరిగాడు. యుద్ధరంగములో పోరాడుటకు కొరకు అన్నిరకములైన ఆయుధములను వాడగలసామర్థ్యము గలవాడు. అయితే మోషే ఏవిధంగా దేవున్ని కలిశాడు? దేవుని ప్రేమ అతని

జీవితములో కుమ్మరించబడింది. దేవుడు అతనియందు సంతోషించుటవల్ల అతనిని ఏర్పరచుకొన్నారు.ఏ ప్రేమ కావాలని మోషే వెదికాడో, ఆ ప్రేమను దేవుడు అతనిపై కుమ్మరించారు. దేవుడు అతనితో మాట్లాడుతూ ప్రత్యేకమైన వ్యక్తిగత సంబంధము ఏర్పరచుకొన్నారు.

యాకోబును నేను ఎక్కువగా ప్రేమిస్తాను, యాకోబు అనేక తప్పితాలు చేశాడు. తండ్రిని మోసపుచ్చాడు. అన్నను మోసపుచ్చాడు, అయినప్పటికి "ఎందుకు తప్పితాలు చేశావు" అని దేవుడు అతనిని అడుగలేదు. కాగా దేవుడు అతని మీద పరలోకపు ఆశీర్వాదములు, మహిమను కుమ్మరించారు, దేవదూతలను ఏర్పాటుచేసి అతనిని ఘనపరచాడు. దేవుడు అతని తప్పితాలను ఎత్తిచూపి అతనిని దు:ఖపరచలేదు. ఇదే దేవుని యొక్క ప్రేమ, ఈ విధంగా వుంటుంది.

దావీదు ఈ విధముగా చెప్పుచున్నాడు "నిన్ను ఆశ్రయించు వారందరు సంతోషించుదురు, నీవే వారిని కాపాడుదువు, గనుక వారు నిత్యము ఆనందధ్వని చేయుదురు." కీర్తనలు 5:11

" నా విశ్వాస్యతయు నా కృపయు అతనికి తోడైయుండును నా నామమును బట్టి అతని కొమ్ము హెచ్చింపబడును." కీర్తనలు 89:24. దావీదు దేవున్ని ప్రేమించటంను బట్టి ఈ మాటలు చెప్పుచున్నాడు.

ఏశావు తన తమ్ముడైన యాకోబును చంపాలని నిచ్చయించుకొన్నాడు. ఇదే సమయములో యాకోబు దేవుని ప్రేమను గురించి జబ్బోక్‌నదీ తీరాన ఉత్సాహించుచున్నాడు. మనము ఎరుగని వారి ప్రేమను గురించి ఎప్పుడు తలంచము, సంతోషించము. మనలను ప్రేమించే వారిని గురించి అనేక తలంపులు కలిగియుంటాము, వారితో కలసి వుండాలని ఆశపడతాము. యాకోబు తన అన్నయైన ఏశావుని కలుసుకోవటానికి ఎంతో భయపడ్డాడు, ఎందుచేతనంటే ఏశావు తనకు హాని చేస్తాడని తలంచి భయపడ్డాడు. అందుచేతనే యాకోబు అన్నకు అనేక బహుమానములు పంపించి అతనిని మెప్పించానికి ప్రయత్నంచేశాడు. భార్య పిల్లలను రెండు ప్రత్యేక గుంపులుగా చేసి వారిని ప్రత్యేక పరిచాడు. " ఏశావు అతనిని ఎదుర్కొన పరుగెత్తి అతనిని కౌగిలించుకొని అతని మెడమీద పడి ముద్దు పెట్టుకొనెను; వారిద్దరు కన్నీరు విడిచిరి. " ఆదికాండము 33:4. వారి మధ్య సమాధానము ఏర్పడింది. ఇది సామాన్యమైన విషయము కాదు సుమా! . దేవుని ప్రేమ వలననే ఇది సాధ్యపడింది,

దేవుని ప్రేమ ఎప్పటికి మారనిది. ఆయన ప్రేమ నిశ్చయముగా నిన్ను మార్చుతుంది. 'అతనికి నా కృపను ఎడము చేయను, నా నిబంధన ఆతనితో నిత్యము నిలిచి ఉండును.' అ రాత్రి దేవుడు తన . నిబంధనను అబ్రహాముతో స్థిరపరచారు. ఆయన యాకోబు సంతానమును కీడు నుండి కాపాడారు.ఈ విధంగా దేవుని ప్రేమ మనలను కృపచేత ఏర్పరచుకొనుచున్నది. దేవుని ప్రేమను గురించి మనము ఉత్సహించినప్పుడు కృప సమృద్ధిగా మనకు కలుగుతున్నది.

## దేవుని ప్రేమ మనలను కాపాడుతుంది.

" దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." యోహాను 3:16. దేవుడు తన అద్వితీయ కుమారుని ఈలోకమునకు

పంపించారు, అందరిలాగ అన్ని మార్గములలో ఆయన కూడ శ్రమలను శోధనలను అనుభవించారు. ఎవ్వరైతే ఆయన యందు విశ్వాసముంచుతారో వారు నశించిపోకూడదని, శిక్షింపబడకూడదని ఆయన ద్వారా విడుదలకలుగచేయుచున్నారు.

ఏసుప్రభువు ఈ లోకములో వున్నప్పుడు చాలామంది గ్రుడ్డివారి కన్నులు తెరిచారు.మార్కు సువార్త **10:46-52** వరకు చదివినట్లయితే యేసు ఆ మార్గములో వెళ్తున్నారని గుడ్డివాడైన బర్తిమయి యను గ్రుడ్డి బిక్షకుడు ఎరిగి కేకలు వేశాడు. దావీదు కుమారుడా యేసూ, నన్ను కరుణింపుమని కేకలు వేశాడు. అయితే సమస్తము ఎరిగిన ప్రభువు అతనిని పిలచి నేను ఏమి చేయాలని నీవు కోరుకుంటున్నావని అడిగారు. ఇదే యేసు యొక్క ప్రేమ. యేసు వానికి చూపును ప్రసాదించారు. చూపుపొందిన తరువాత బర్తిమయి దేవుని ప్రేమను బట్టి ప్రతి దినము ఉత్సహించివుంటాడు. బర్తిమయి ఈ లోకము దృష్టిలో బిక్షగాడుగా వున్నాడు, కానీ అతడు ఏసు ప్రభువును గురించి తెలుసుకొన్న వాడుగా, దేవుని ప్రేమను బట్టి ఉత్సహించే వాడుగా ఆయన యందు నమ్మికయుంచిన వాడుగా వున్నాడు. అందుచేతనే యేసు వాని కేకలు విని ఆ స్థలములోనే నిలిచి వానికొరకు అద్భుతము చేశారు. ప్రభువు ప్రేమను గురించి ఉత్సహించినట్లయితే నీ గృహమునికి కూడ సమాధానము, విడుదలకలుగుతుంది.

"ఓ ఇశ్రాయేలు, యెహోవా మీద ఆశపెట్టుకొనుము, యెహోవా యొద్ద కృపదొరుకును, ఆయన యొద్ద సంపూర్ణ విమోచన దొరకును. " కీర్తనలు **130:7** దేవుని యొద్ద విస్తారమైన కృప మరియు విడుదలదొరకును అని దావీదు అంటున్నాడు. మనము ఆయనను ప్రేమించిన ఎడలఆయన ప్రేమను రుచిచూడగలము. ఆయన ప్రేమ రుచిచూచిన ఎడలఆయన కృపను మరియు రక్షణను, విమోచనను పొందుకోగలరు. ఆయనను ప్రేమిస్తేనే పై బహుమానములన్ని పొందుకోగలరు.

## దేవుని ప్రేమ మనలను ఎన్నడు త్రోసివేయదు.

దేవుడు సంసోనుతో నిబంధన చేశారు. ఆ నిబంధన కేవలము దేవుని ప్రేమను బట్టియే చేయబడింది. అందువల్లనే సంసోను జీవితకాలమంత బలమును అనుగ్రహించారు. అయితే సంసోను దేవుని ప్రేమించే విషయములో విఫలుడైపోయాడు. దేవునితో చేసికొన్న నిబంధనను త్రోసివేశాడు. తెంచివేశాడు. చివరికి దేవునికి మొఱ్ఱపెట్టాడు. అన్ని కోల్పోయి కాలములో దేవుని ప్రేమను జ్ఞాపకం చేసికొని తిరిగి ఉత్సహించాడు. ఇందును బట్టి దేవుడు అతని పక్షముగా పోరాడినాడు.

తరువాతదిగా వ్యభిచారములో పట్టు బడిన స్త్రీని అందరు శిక్షించాలని కోరారు, కానీ ప్రభువైన యేసు ఆమె పాపములను బట్టి శిక్షించలేదు. అంతమట్టుకే కాదు అమె పట్టుకొని వచ్చిన జనులగుంపంతటికి ఒక పాఠము నేర్పించారు. " అమ్మ ! ఎవ్వరును నీకు శిక్షవింపలేదా? అని యేసు అమెను అడిగారు, అందుకు ఆమె లేదు ప్రభువా అనెను.అందుకు యేసు నేనును నీకు శిక్ష విధింపను; నీవు వెళ్ళి ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను." యోహాను **8:11.** ఈ విధముగా దేవుడు ఆమెను ప్రేమతో ఆకర్షించారు. అందువల్లనే ఆ స్త్రీ యేసు సిలువలో మరణంచు సమయములో ఆయన పాదములయొద్దనే నిల్చొని ఉన్నింది.

సిలువలో ప్రభువైన యేసు మరణించుచున్నప్పుడు మరి ఇద్దరు సిలువలో వ్రేలాడబడి నప్పటికి ఒకడు ఆయన స్థితిని చూచి " యేసు , దేవుని కుమారుడా ! నీ రాజ్యముతో వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకముంచుకొ," అని ప్రార్థించాడు. మీరు బైబిల్ చదివేటప్పుడు, కేవలము అధ్యాయము మరియు వచనము మాత్రమే జ్ఞాపకముంచుకోవటానికి చదవకండి. పరిశుద్ధాత్మ దేవుడు నీకు అనేక సంఘటనలను తెలుయచేస్తారు. సిలువ మీద వున్న దొంగను, ఆయన ప్రేమ విడిచి పెట్టలేదు అతనిని ప్రేమించి పరదైసుకు చేర్చింది. ఈ లోకములో నుండి మనలను ప్రత్యేకించి ఉన్నతముగా నిలువబెడుతుంది. అతనిని రక్షించి విడిపించి, పరలోకములో స్థానమును ఇచ్చింది. దేవుని ప్రేమ విడిచి పెట్టకుండ పరలోకమున చేర్చుకొన్నాడు. మీరు ఆయన ప్రేమను అనుక్షణం రుచిచూడవచ్చును. ఆయన ఎన్నడు విడిచిపెట్టరు. ఆయన ప్రేమను గుర్తించి, ఆ ప్రేమకు విలువ నిచ్చినట్లయితే ఆగాపే ప్రేమ నిన్ను విడిచిపెట్టకుండ వెంట ప్రయాణము చేస్తుంది. ఆయన ప్రేమను రుచిచూచినట్లయితే నీవు ఎన్నటికి పాపము చేయలేవు. దీనికి ప్రత్యేకమైన ఉదాహరణ యోసేపు. ఇప్పటి వరకు మీరు అనేక పాపములు చేసియుండవచ్చును. అది ఒక సమస్య కాదు. ఇప్పటినుండైన ఆయన ప్రేమను రుచిచూడటం ప్రారంభించు, ఆయన ప్రేమను బట్టి ఉత్సహించు.

**శ్రమలలో శోధనలలో దేవుని ప్రేమ మనలను విడిచిపెట్టదు.**

"తాను శోధింపబడి శ్రమ పొందెను గనుక శోధింపబడు వారికిని సహాయము చేయగలవాడై యున్నాడు." హెబ్రీ **2:18.** ఈ వాక్యము ప్రకారము ప్రభువైన యేసు అన్ని రకములైన శోధనలను జయించియున్నారు. అందుచేత మనకు అభయమునిస్తున్నారు, "నేను అన్ని శోధనలశ్రమలగుండా వెళ్లియున్నాను, గనుక మీరు అధైర్యపడవలసిన అవసరము లేదు, నేను మీకు సహాయము చేస్తాను, మీరు కూడ అన్నింటిని జయించగలరు" అని మనకు తన యొక్క అపారమైన ప్రేమను బట్టి అభయమును ఇస్తున్నారు. అందుచేతనే పౌలు కూడ చెబుతున్నాడు, ప్రభువు మనకు ఆశ్రయముగా వుంటారని. లాజరు మరణ విషయములో ప్రభువు మరణబాధను ఎరిగి కన్నీరు కార్చారు. అదేవిధంగా గ్రుడ్డివాని విషయములో కూడ ఆయన వాని బాధను ఎరిగి బర్తిలోమయిని స్వస్థపరచారు. ఏవిధంగా దెయ్యము పట్టిన వ్యక్తి బాధపడతాడో కూడ ప్రభువు ఎరిగిన వాడుగా వున్నారు. అందు నిమిత్తమే సేనా దెయ్యములు పట్టిన వానిని వెదకి విడుదలను అనుగ్రహించారు.

చివరిగా ప్రభువైన యేసు సిలువమీద భయంకరమైన మరణమును పొందియున్నారు, అందుచేతనే మనకు ప్రధానయాజకుడుగా అన్ని శ్రమలు ఎరిగిన వాడుగా వున్నారు. " మనకు ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేని వాడు కాదు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను." అని హెబ్రీ **4:15**లో వ్రాయబడియున్నది.

అవును ప్రియులారా ! మనము శోధనలను శ్రమలను జయించాలంటే మనకు దేవుని ప్రేమ నిశ్చయముగా ఎంతో అవసరము. కాబట్టి ఈ దినము నుండి ప్రతి పాపమునకు స్వస్తి పలకండి, కనీసము సులభముగా మాట్లాడే అబద్ధములను కూడ మానివేయండి. ఆయన ప్రేమను బట్టి ఉత్సహించండి. సంతోషించండి. ఆనందించండి.

## దేవుని ప్రేమ మన పక్షమున పోరాడుతుంది.

దేవుని ప్రేమ మనపక్షమున పోరాడి మనకు శత్రువులనుండి రక్షణ కలిగించును. అబ్రహాముకు దేవుని పైన అపారమైన ప్రేమ వుండటంను బట్టి విధేయతతో తన విశ్వాసయాత్రను ప్రారంభించాడు. ఆ దినములలో రాజులు తమకు నచ్చిన అందమైన స్త్రీలను తీసికొని తమ భార్యలుగా చేసికొంటారు. శారా తన సహోదరి అని చెప్పటమును బట్టి, అభిమోలేకు రాజు కూడ అదేవిధంగా చేశాడు.కానీ దేవుడు రాత్రికాలమందు దర్శనములో అభిమెలేకు రాజుకు అగుపడి "నీవు తెచ్చుకొనిన స్త్రీ, ఆ వ్యక్తి యొక్క భార్య గనుక ఈ విషయములో నీవు చచ్చిన వానితో సమానమని" హెచ్చరించెను. అంత మాత్రమే కాదు అభిమెలేకు యింటివారికి దేవుడు శారా నిమిత్తము వేధన కలుగచేసెను. అభిమెలేకు ఆమెయొద్దకు వెళ్ళలేదు. అభిమెలేకు హృదయములో దేవుడు భయము కలుగచేసెను. ఈ విధముగా దేవుడు అబ్రహాము భార్యకు ఏ హాని కలుగకుండ కాపాడినారు.

అబ్రహాము దేవుని ప్రేమను బట్టి ఎంతో ఉత్సహించినాడు, దినదినము చేతులెత్తి ఆయనను ఘనపరుస్తూ దేవునితో వ్యక్తిగత సంబంధము కలిగియుండెను. దేవుడు అబ్రహాముతో స్నేహితుని వలే మాట్లాడేవారు. యూదులచరిత్రను చూచినట్లయితే అబ్రహాము యొక్క తండ్రి గారు విగ్రహములను బొమ్మలను తయారుచేసేవాడు. కానీ అతని కుమారుడైన అబ్రహాము దేవునిని ఎంతో ప్రేమించాడు.అందువలన అతడు దేశములను స్వాస్థ్యముగా సంపాదించుకో గలిగాడు, దేవుని ఆశీర్వాదములను పొందినాడు.

ప్రియమైన దేవుని ప్రజలారా! దేవుని ప్రేమించటములో ఎంతో నమ్మకముగా వుండండి, ఆయన ప్రేమ మనలను మోసపుచ్చదు, కృంగదీయదు.ఆయన ప్రేమ మనలను కృపకు పాత్రులుగా చేస్తుంది. చేస్తుంది. అదే ప్రేమ మనలను పాపము నుండి శాపము నుండి, దు:ఖము నుండి రక్షించును.

ఈ లోకము మరియు మీ బంధువులు మిమ్మును తృణీకరించవచ్చు కానీ దేవుని ప్రేమ ఎన్నటికి తృణీకరించదు, విడువదు ఎడబాయదు. ఆయన ప్రేమ శ్రమలకు శోధనలకు అప్పగించదు. నీ పక్షమున పోరాడుతుంది, నిన్ను రక్షిస్తుంది. కాబట్టి ప్రతిదినము ఆయన ప్రేమను మాటలద్వారా క్రియలద్వారా, మీ జీవితము ద్వారా ఉత్సహించి వ్యక్తపరచండి. అప్పుడు మీరు మీ జీవితములో మహిమగలకార్యములు చూస్తారు. దేవుడు మిమ్మును దీవించును గాక !

'ప్రేమామయుని పరిచర్య' సోషల్ మీడియా వివరములు :
Social Media Details of the Ministry of Jesus

facebook
Ministry of Jesus
My Deliverance Church
Ananda Stira
Margret Stira
Rev.Dr.A Joshua
Jane Joshua
Jonathanmosesstira

Youtube
Ministry of Jesus
My Deliverance Church
Dr Jane Joshua

Twitter
Ministry of Jesus
drjane15
My Deliverance Church
Jonathanstira

Instagram
ministryofjesus.in
dr.janejosh
mydeliverancechurch
Jonathanmosesstira

info@mojindia.org
www.ministryofjesus.in
www.mydeliverance.church
www.sjsavestrust.in

# స్తుతి నివేదిక



## శత్రువు చేతిలో నుండి విడుదల



కొన్ని సంవత్సరముల క్రిందట రాత్రి సమయములో నిద్రిస్తూవుండగా నా కుమార్తె తన నాలుకను నోటిలోనుండి ముందుకు తెచ్చి పామువలే శబ్ధము చేసింది. అయితే అది గమనించిన నేను వెంటనే మ్రొక్కుబడి ప్రార్ధన చేసికొన్నాను, "నా కుమార్తె ఈ సాతాను బందకపు సమస్య నుండి విడిపించబడితే నేను ' ప్రేమామయుని పరిచర్య ' కు సాక్ష్యమిస్తాను " అని మ్రొక్కుబడిచేసికొన్నాను.

మరుసటి దినము రాత్రి నా కుమార్తె ప్రశాంతంగా నిద్రపోవటం గమనించాను. ప్రభువు నామ్రొక్కుబడిని అంగీకరించి నా కుమార్తెను స్వస్థపరిచారు. నేను కూడ రాత్రులలో నిద్రపోయేవాన్ని కాదు, ఇట్టి సమయములో 'ప్రేమామయుని పరిచర్య ప్రార్ధన సెంటర్' లో మార్చి నెలలో నిర్వహించబడిన కూడికకు హాజరయ్యాను. నేను అక్కడికి వెళ్లగానే ఒక ఆత్మ నన్ను వదలిపోయింది.

ఇప్పుడు నేను కూడ ప్రశాంతంగా నిద్రపోతువున్నాను. ఈ రెండు అద్భుతకరమైన విడుదలను బట్టి నేను ప్రభువుకు కృతజ్ఞుడను. ఆయనకే మహిమ కలుగును గాక !

– శ్రీమతి. ఏంజిల్. ఊటి.

## అద్భుతకరమైన స్వస్థత

1990 సం|| మొట్ట మొదటిసారిగా నాగర్ కోలయిల్ లో నిర్వహించబడిన కూడికలు హాజరైయ్యాను. దేవుని వాక్యము నా హృదయాన్ని ఎంతో తాకింది. ఆ రోజున రక్షణానందమును పొందుకొన్నాను. ఆ రోజు నుండి 'ప్రేమామయుని పరిచర్య' వారు నిర్వహించు ప్రతి కూడికకు నేను హాజరౌతున్నాను. నేను అనేక సార్లు కూడికలకు రావాలని మా తల్లిగారిని ఆహ్వానించారు, కానీ అమె రాలేదు.

కానీ 1997 సం|| ఒక రోజు ఆమె మనస్సు మార్చుకొని కూడికకు వచ్చారు.ఆ రోజు వాక్యమును బోధించిన తరువాత డా||ఆనందస్థిరా అయ్యగారు ఒక ప్రక్క మా అమ్మగారి చెయ్యి పట్టుకొని మరొకప్రక్క వేరేవాల్లకొరకు ప్రార్ధిస్తూవున్నారు. తరువాత మేము కూడ ప్రార్ధనచేయించుకొని ఇంటికి వచ్చేశాము. ఇంటికి వచ్చిన తరువాత మా అమ్మగారు గమనించారు ఏచెయ్యినైతే డా||ఆనందస్థిరా అయ్యగారు పట్టుకొని వున్నారో ఆ చెయ్యికి అనేక సంవత్సరములుగా వున్న వాపు మరియు నొప్పి వెళ్లిపోయింది. ఇది గ్రహించి మా అమ్మగారు ఎంతో సంతోషించారు.

'ప్రభువా మీకు స్తుతి కలుగును గాక !' అని పెద్ద శబ్ధముతో కేకలువేశారు. ఈ అద్భుతమును బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లించుకొను చున్నాము. అయ్యగారికి మా వందనములు

– రజినీ పుష్పకళ. నాగర్‌కోయిల్.

## ప్రభువు సహాయము చేశారు.

నాగర్‌కోయిళ్‌లో జరిగిన కూడికలకు నేను హాజరైనప్పుడు డా॥ఆనందస్థిరా అయ్యగారు నా చేతులమీద తలమీద చేతులుంచి నా కొరకు ప్రార్థించి మీరు ఇన్నోవా కారు కొంటారు అని చెప్పారు. మేము ఆ మాట విని ఆశ్చర్య పోయాము. ఇంటికి వెళ్ళిపోయాము. అయ్యగారు చెప్పి నట్లే ప్రభువు అద్భుతముగా సహాయము చేశారు. మేము ఇన్నోవా కారు కొన్నాము. దేవునికే మహిమ కలుగును గాక!

– శ్రీమతి. కృప విన్‌సెంట్. సురియకోడు.

## చేతుబడి బంధకములనుండి విడుదల



సాధారణమైన విధంగా కాదు, మాకు తెలియని విధంగా మా ఇంటిలో ఎప్పుడు దుమ్ముదూళి చేత నిండిపోతుంది. ఆ దుమ్ము ను దూళిని శుభ్రము చేయటం ఎంతో కష్టంగా వుండేది అందువల్ల నేను అలసిపోయేదాన్ని. శుభ్రము చేసిన కొద్దిసేపటికే మళ్లి దూలిదుమ్ముచేత నిండిపోయేది. ఈ విధంగా చాలాదినాలు నేను కష్టపడ్డాను.

గత ఆగష్టు నెలలో తిరుచ్చిలో జరిగిన కుటుంబ ఆశీర్వాద కూడికకు నేను హాజరైనాను. ప్రార్థన సమయములో డా॥ఆనందస్థిరా అయ్యగారు "నీ యింటిని దుమ్ముదూళితో నింపే చేతుబడి ఆత్మను బందించి ప్రభువు విడుదలను కలుగచేస్తున్నారు." అని ప్రవచించారు. ఆ తరువాత మా యింట్లో దుమ్ముదూళి రావటం ఆగిపోయింది. దేవుని కృపను బట్టి దేవునికే మహిమ కలుగును గాక!

– శ్రీమతి.మరగతం. కారైకూడి.

## చక్కగా మాట్లాడగలుగుతున్నాడు, నడువగలుగుతున్నాడు.



నా అన్నకుమారుడు దానియేలు 2012 సంలో జన్మించినాడు. ఆ అబ్బాయి వయస్సులో ఎదుగుతు న్నాడు, వాడిలో వున్న బల హీనతలు మేము గుర్తించ లేకపోయాము. ఆ అబ్బాయి నడువలేడని, మాట్లాడలేడని మేము నిదానంగా గుర్తించాము. అంతే కాదు వాడినోటి నుండి జొల్లు కారుతూ వుండేది. వాడికి మూడున్నర సంవత్సరములవయస్సులో 'ప్రేమామయుని పరిచర్య' ప్రార్థన సెంటర్‌కు వచ్చి ప్రార్థించమని కోరాను. వారు ప్రార్థించారు.

ఆ చిన్నవాడికొరకు ప్రభువు అద్భుతము చేశారు. వాడిప్పుడు మాట్లాడ గలుగుతున్నాడు, నడువగలుగుతున్నాడు. ఇతర పిల్లలవలే అన్ని పనులు చేయగలుగుతున్నాడు. ఇప్పుడు ప్రతిదినము స్కూల్‌కు వెళ్తున్నాడు, చదువగలుగుతున్నాడు. మా కుటుంబములో ఈ అద్భుతము చేసిన ప్రభువుకు స్తుతి కలుగును గాక ! ప్రేమామయుని పరిచర్య వారికి నా వందనములు తెలియచేసికొనుచున్నాను.

– శ్రీమతి జాక్యులిన్ రీట. తిరుచ్చి.

## నీట్ పరీక్షలలో అద్భుతమైన విజయం



నా పెద్దకుమారుడు నీట్ పరీక్షలకొరకు సిద్ధపడు చుండగా, నేను తిరునల్వెళ్ళిలో జరిగిన కూడికలకు హాజరైయ్యాను. డా॥అనందస్థిరా గారిని నా కుమారుని కొరకు ప్రార్థించమని కోరాను. అయ్యగారు ఎంతో భారంగా ప్రార్థించి ప్రభువు మెడికల్‌లో సీటు కొరకు నీ కుమారునికి సహాయం చేస్తారు, అని ఎంతో ధైర్యపరిచారు.

నా కుమారుడు నీట్ పరీక్షలలో 635 మార్కులు పొందగలిగి గవర్నమెంటు కాలేజిలో సీటు పొందగలిగాడు. ఇప్పుడు 2వ సం॥ రాయవెళ్ళూర్ సి.యం.సి లో చదువుచున్నాడు. ప్రభువు నా కుమారునికి సహాయము చేసినందుకు ఆయన కృపను బట్టి మంచి కాలేజిలో సీటు ఇచ్చినందుకు ఆయనను స్తుతించుచున్నాను. ప్రార్థించిన అయ్యగారికి వందనములు.

– డా॥ షకీన. పలాయంకోట్టై.

## కంటిచూపు తిరిగి వచ్చింది. మాట్లాడటం నడవటం మొదలైయింది.

పుట్టినప్పటి నుండి ఆ కుమారునికి ఒక కన్ను కనిపించదు, ఇంకొక కన్ను కూడ సరిగా కనిపించదు. ఇంతే కాదు, చక్కగా నడువలేదు, మాట్లాడలేదు. ఇట్టి సమయములోనే నాగర్‌కోయిల్ లో కూడికలు డా॥ ఆనందస్థిరా గారు నిర్వహించారు. నా కుమారున్ని అయ్యగారికి చూపించి ప్రార్థించమనికోరాను. అయ్యగారు ఎంతో భారముగా ప్రార్థించారు. ఆ తరువాత తిరుచ్చిలో జరిగిన కుటుంబ ఆశీర్వాద కూడికకు నా కుమారున్ని తీసికొని రావటం జరిగింది.



అయ్యగారి కుటుంబము లోని వారందరు ప్రార్థిం చారు. ఆ తరువాత కొద్ది దినములకే నా కుమారుడు నడువగలుగుతున్నాడు, మాట్లాడగలుగుతున్నాడు, కళ్ళు కూడ చక్కగా కనబడుతున్నాయి. ఇప్పుడు నా కుమారుడు కాలేజిలో 2 వ సం॥ చదువు చున్నాడు. ఈ అద్భుతమును బట్టి కోట్ల కదికమైన స్తుతులు ప్రభువుకు చెల్లించు కొనుచున్నాను. అయ్యగారికి వారి కుటుంబముకు నా వందనములు చెల్లించుకొనుచున్నాను.

– శ్రీమతి.మేరి విజయరాణి. తిరువట్టార్.

## నిరుద్యోగియైన నా కుమారునికి దేవుడు అద్భుతకరంగా ఉద్యోగమిచ్చారు.

నా కుమారుడు సహశీలసుతన్, వయస్సు 41 సం॥లు మిలటరీలో 15 సం॥ పని చేసి పదవి విరమణ చేసి 2020 సం॥ ఇంటికి వచ్చాడు. ఆ తరువాత ఏ ఉద్యోగమునకు వెళ్ళలేదు. ఫిబ్రవరి మాసములో నాగర్‌కోయిల్‌లో జరిగిన కూడికలకు నేను హాజరై, ప్రార్థనవిన్నపములలో నా కుమారుని ఉద్యోగము కొరకు ప్రార్థించమని కోరాను. ఆదే నెల21 వ తేదీ అయ్యగారు ఉత్తరము వ్రాశారు, "నీకుమారునికి సరిపోయే

ఉద్యోగమును ఇచ్చి దేవుడు ఆశీర్వదించబోతున్నారు” అని వ్రాశారు. ఇప్పుడు నా కుమారునికి ఆవిని అనే పాలకంపెనీలో ఒక ఉద్యోగము దేవుని కృపవల్ల వచ్చింది.

నా కుమారుని కొరకు ప్రార్థించిన అయ్యగారికి వారి కుటుంబానికి నా వందనములు తెలియచేసి కొనుచున్నాను.

– శ్రీమతి.భార్గవి నాగర్‌కోయిల్.







**TELUGU WHATSAPP NO. +91 91770 87860**



# ప్రభువును వెదకండి.

వాక్యోపదేశకులు: శ్రీమతి. మార్గరేట్ స్థిర గారు.

ప్రభువైన యేసుక్రీస్తు మధురమైన నామములో నా ప్రియ సహోదరి, సహోదరులందరికి మా యొక్క శుభాకాంక్షలు తెలియచేసికొనుచున్నాను.

ఎన్నటికి మారని దేవుని కృప మీపై నిలిచియుండును గాక ! మిమ్ములను కాపాడి మిమ్మును ఆశీర్వదించును గాక ! ఈ నూతన మాసములో మనము ధ్యానించుటకు ప్రభువు ఇచ్చిన వాక్కు

"నేను యెహోవా యొద్ద విచారణ చేయగా ఆయన నాకుత్తరమిచ్చెను, నాకు కలిగిన భయములన్ని ంటిలో నుండి ఆయన నన్ను తప్పించెను." కీర్తనలు 34:4

మనము జీవించుచున్న ప్రస్తుత దినములలో వివిధరకములైన వ్యాధులు, రోగములు, కౄరత్వము, ఆశీర్వాదములు లేని బ్రతుకులు, మొదలగునవన్ని ప్రజలకు సమాధానము లేకుండ చేసి కష్టములు కలుగ జేస్తున్నాయి. ఈ దినాలలో అనేక మంది ప్రజలు "మాకు కలుగుతున్న ఈ కష్టములకు అంతము లేదా?" అని ప్రశ్నిస్తున్నారు. ఏదియేమైనప్పటికి మనము ప్రభువును వెదకినట్లయితే అన్నింటికి పరిస్కారము కలదని మనము గ్రహించాలి. మన ప్రభువు ఒక్కరే అన్ని విధములైన బంధకములనుండి మనలను విడిపించగలరు. నా జీవితములో కూడ ఎన్నో సమస్యలు పల్లేరు ముండ్ల వంటి సమస్యలు నాకు వుండేవి. ఆ సమయములో నేను దేవున్ని వెదకడం జరిగింది, ప్రభువు నా మొఱ్ఱ విన్నారు, ఇప్పటి వరకు కాపాడుతూ వచ్చారు. ఆయన నన్ను ఎన్నటికిని మరచిపోలేదు.

## ప్రభువును ఎలా వెదకాలి. ?

"ఆయన పరిశుద్ధ నామమును బట్టి అతిశయి ంచుడి. యెహోవాను వెదకు వారు హృదయమునందు సంతోషించుదురు గాక. యెహోవాను వెదకుడి ఆయన బలమును వెదకుడి, ఆయన సన్నిధిని నిత్యము వెదకుడి." కీర్తనలు 105:3-4. ప్రభువు మనలను కోరేది మనము ప్రతిదినము ఆయన సన్నిధిని వెదకాలని, అట్లు వెదకిన ఎడలమనము బలము పొంది ప్రతి సమస్యనుండి విడుదలపొందుతాము.

బహుశ మీరనుకోవచ్చు, 'నేను పని చేస్తున్నాను, నాకు చాలపని వున్నది, నాపైన చాలా భాధ్యతలు వున్నాయి, ఇట్టి పరిస్థితులమధ్యలో నేను దేవున్ని ఎలా వెదకాలి.' అని అనుకోవచ్చును. ఈ లోకములో మీకు విస్తారమైన పని, వుండవచ్చును. దినమంత చేసిన సమయము సరిపోకపోవచ్చును. ఇట్టి సమయములలో కూడ మీరు దేవునితో మాట్లాడుతూ, స్తుతిస్తూ వుండవచ్చును. ఇప్పటికే మీరు అనేక మైన మేళ్లు మీ జీవితములో పొందుకొని వుండవచ్చు, వాటన్నింటిని గురించి తలంచుకొని వాటన్నింటిని బట్టి ప్రభువును స్తుతించండి. వంటగదిలో కూడ పని చేసుకొంటూ మీరు దేవునిని మహిమ పరచవచ్చును. మీరు ప్రయాణం చేస్తూ కూడ ప్రభువును స్తుతించవచ్చును. ఈ విధంగా చేసినట్లయితే మీ

హృదయము ఎంతో సంతోషిస్తుంది. అప్పుడు అన్నివిధములైన చింతలు, భారములు , భయములు మీ యొద్ద నుండి తొలగిపోతాయి.

" యెహోవా దొరకు కాలమునందు ఆయనను వెదకుడి ఆయన సమీపముగా ఉండగనే ఆయనను వేడుకొనుడి. " యెషయా 55:6. ' యెహోవా సమీపముగా నుండగనే ఆయనను వెదకండి ' అనే వాక్యము అనేక సార్లు మనకు కనిపిస్తుంది. మీరు మీ వ్యక్తిగత ప్రార్థనలు చేసుకొనే సమయములో మరియు మీ కుటుంబ ప్రార్థన సమయములో ఆయన సన్నిధిని మీరు అనుభవించవచ్చును. మీరు చర్చికి వెళ్ళినప్పుడు, లేదా మన కూడికలకు వచ్చినప్పుడు ఆయన మీకు సమీపముగా వున్న అనుభవం పొందవచ్చును. మనము ఆయనను మహిమ పరచిన ఎడల ఆయన మనలను ఆశీర్వదిస్తారు.

## ప్రభువును వెదకిన ఎడలమీ జీవితము వర్ధిల్లు తుంది

ఈ దినములలో అనేక కుటుంబాలు సంతోషము సమాధానము లేకుండ అప్పులతో చింతలతో, పిల్లలగురించిన సమస్యలతో మరణకరమైన సమస్యలలో కృంగిపోయి ఉత్సాహము లేని కుటుంబాలుగా వున్నాయి. కానీ దిగులు పడకండి, హృదయములో కృంగిపోకండి, సమాధానకర్తను వెదకి నప్పుడు, మీ కుటుంబాలకు సమాధానము వస్తుంది.

మేము అద్దె ఇంటిలో వున్న దినాలలో అనేక సమస్యలగుండా వెళ్లవలసి వచ్చింది. పరిచర్యలో వున్నందు వల్ల అనేకులు మమ్మును దర్శించేవారు. ఇంటి యజమాని 'మీ ఇంటికి అనేకులు వస్తున్నందు వల్ల నేలగుంతలు పడుతున్నదని చెప్పి అద్దెపెంచేవాడు. అందువల్ల మేము ఎంతో ఇబ్బంది పడేవాళ్లము. అందుచేత బ్యాంకులో అప్పు తీసికొని ఇల్లు కట్టుకోవాలని అనుకొన్నాము.

అయితే బ్యాంకు లోన్ తీసికోవడం కూడ సమస్యగా మారింది. అయితే ప్రభువు అద్భుతము జరిగించి ఇల్లు కట్టుకొనేలా చేశారు. మనము దేవున్ని వెదకినట్లయితే మన జీవితములను ఆయన ఆశీర్వదిస్తారు.

" నీ ఆవరణములలో నివసించునట్లు నీవు ఏర్పరచుకొని చేర్చుకొనువాడు ధన్యుడు, నీ పరిశుద్ధాలయముచేత నీ మందిరములోని మేళ్ళ చేత మేము తృప్తిపొందెదము. " కీర్తనలు 65:4

ఈ వాక్యప్రకారము ప్రభువు తన ఆలయములో అనేక ఆశీర్వాదములను దాచియుంచినారు. ఈ ఆశీర్వాదములను మన శరీర నేత్రాలతో చూడలేము. అయితే ఆయన యందు నమ్మికయుంచి ఆయనను వెదకినట్లయితే అఆశీర్వాదములను పొందుకొని సంతోషముగా జీవించగలము. తన ఇంటిలోని మేళ్ళచేత దేవుడు ఈ విధంగా తృప్తిపరుస్తారు. " యెహోవా నిత్యము నిన్ను నడిపించును ఆయన నిన్ను తృప్తిపరచి నీ యెముకలకు బలపరచును నీవు నీరు కట్టిన తోటవలెను, ఎల్లప్పుడు ఉబుకు చుండు నీటి ఊటవలెను ఉండెదవు." యెషయా 58:11.

## ప్రభువును వెదకిన వారికి శ్రేష్ఠమైన బహుమానము దొరకును.

" విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన

యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా. " హెబ్రీయు 11:6. పూర్ణ హృదయముతో మనఃపూర్వకముగా దేవుని వెదకిన యెడలమీకు ఏదికొదువ యుండదు. శ్రేష్టమైనవి మీకు లభిస్తాయి. తనను వెదకువారందరికి ఆయన మంచి శ్రేష్టమైన బహుమానములను ఇచ్చువాడైయున్నారు. ఆయన మీ కుటుంబమును ఆశీర్వదించి మీ పిల్లలను మరియు మీ పిల్లలపిల్లను కూడ ఆశీర్వదించి, మంచి ఆరోగ్యమును, నెమ్మదిని సమాధానమును, సంతోషమును అనుగ్రహిస్తారు. మీకు ఏది కొదువ యుండదు. కీర్తనలు 34:10 వచనము చదివినట్లయితే ప్రభువును వెదకు వారికి ఏ మేలు కొదువయైయుండదు. అని గమనిస్తాం.

మోయాబు దేశము నుండి వచ్చి రూతు జీవితమును చూచినట్లయితే " యెహోవా నీవు చేసిన దానికి ప్రతిఫలమిచ్చును; ఇశ్రాయేలు దేవుడైన యెహోవా రెక్కలక్రింద నుండునట్లు నీవు వచ్చితివి. ఆయన నీకు సంపూర్ణమైన బహుమానమిచ్చును. " రూతు 2:12 లో గమనిస్తాము. ఈవచనము ప్రకారము రూతుకు సంపూర్ణమైన బహుమానమును ఇచ్చారు.

చేయవలసినదంత ఒక్కటే, మీరు ప్రభువును హృదయపూర్వకముగా వెదకటమే. ఈ లోక ఆశీర్వాదములకొరకు కాక, ఈ లోక లాభములకొరకు కాక, నమ్మకమైన హృదయముతో యథార్థముగా ప్రేమించి నట్లయితే మీరు ప్రభువును కనుగొంటారు.

కష్టపడకుండ ఏ ఆశీర్వాదము రాదని మీరు అనుకుంటూ వుండవచ్చును. మీ జీవితములో అనేక అవసరతలు వుండవచ్చును, మీకు అనేక అవరోధాలు వుండవచ్చును, మీకు ఉద్యోగము లేక బాధపడుచుం దవచ్చును. కానీ మీరు దిగులు పడవలసిన అవసరము లేదు. మొదట దేవుని రాజ్యమును వెదకి నట్లయితే మిగిలినవన్నియు మీకు అనుగ్రహించబడును. "ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకండి, అప్పుడు అవన్నియు మీకనుగ్రహించబడును." మత్తయి 6:33.

దేవుడు మిమ్మును మీ కుటుంబములను దీవించును గాక !


**OUR TV PROGRAMS**

**TAMIL**

Thursday, Friday, Saturday, Sunday
08.30 - 09.00 p.m

**TELUGU**

ARADANA TV
Wednesday, Thursday Friday
07.00 - 7.30 p.m

**MALAYALAM**

HARVEST TV
Saturday 7.30 - 8.00 p.m

“ దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును.” ( 2.కొరింథీ 9:7 )

ప్రేమామయుని పరిచర్యకు సులభముగా కానుకలు పంపే విధానములు

మనిఆర్డర్ / చెక్ / డిమాండ్ డ్రాఫ్ట్ / ఆన్‌లైన డొనేషన్ (వెబ్ సైట్ )

బ్యాంక్ అకౌంటు

క్యూఆర్ కోడ్ / యుపిఐ / గుగుల్‌పే / పేటియం / ఫోన్‌పే.

UPI Google Pay Paytm PhonePe

మీరు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ కానుకలు పంపవచ్చును,

మరియు డబ్బు పంపే ఆప్‌లద్వారా 9500487061

## For Bank Details



**MINISTRY OF JESUS**

**A/c no. 10848474869**

**IFS Code : SBIN 0000930**

**( STATE BANK OF INDIA, CANTONMENT, TRICHY MAIN BRANCH )**

కానుకలు పంపిన తరువాత దయచేసి ఆ యొక్క వివరములు వాట్సప్ నం. 95004 87061 కు పంపండి. మీరు వ్యక్తిగతంగా మమ్ములను కూడుకలలో కలసికొని మీ కానుకలను నేరుగా మాకే ఇవ్వవచ్చును.

దేవుని రాజ్యము కొరకు ఉదారంగా మీ కానుకలు,


దశమ భాగములు మ్రొక్కుబడి కానుకలు, కృతజ్ఞతార్పణలు,

‘ ప్రేమామయుని పరిచర్య ’ కు పంపండి.

ప్రేమామయుని పరిచర్య చిరునామ :-

MINISTRY OF JESUS ,

10 th CROSS STREET, WEST EXTENSION, THILLAI NAGAR, TRICHY 620018. Tamil Nadu



# యస్.జే.సేవ్స్ ట్రస్టు ధర్మకార్యములు

## పేదలసంక్షేమము కొరకు మరియు దిక్కులేని వారి సంక్షేమము కొరకు

♦ " నీతిమంతుని పెదవులు అనేకులకు ఉపదేశించును " సామెతలు 10:21

♦ " అందుకు రాజు మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును" మత్తయి 25:40

యస్.జే.సేవ్స్ ట్రస్తు స్థాపకులు డా॥ఆనందస్థిరా గారి జన్మదినమును మార్చి నెల20వ తేది మన్నంపల్లి లో వున్న యస్.కె.బి.మహల్‌మాన్‌టాప్ లో ఎంతో ఘనంగా సంతోషంగా నిర్వహించటం జరిగింది.

యస్.జే.సేవ్స్ ట్రస్తు ట్యూషన్‌లో చదువుచున్న 300 మంది పిల్లలు,మరియు కేర్‌సెంటర్‌లోని పిల్లలు, మరియు వారి టీచర్లు హాజరు కావటం జరిగింది. హజరైన పిల్లలవయస్సు 2 సం॥లనుండి 15 సం॥ వరకు వున్నారు.ఈ పిల్లలందరు 13 గ్రామములనుండి వచ్చినవారు. ఈ పిల్లలలో కొందరికి సరియైన కంటి చూపు లేదు, చెవుడు, కొందరు మూగవారు వున్నారు. వీరి తండ్రులు గనులలో పనిచేసేవారు. పనికొరకు ఇతర ప్రాంతములకు వెళ్ళిపోయి చాలా కాలం తరువాత వారి సొంత గ్రామాలకు వచ్చేవారు. గనులలో చేసే పని చాలా కష్టంగా వుంటుంది గనుక వీరికి త్రాగుడు అలవాటు వుంటుంది. మత్తు పానీయాలు సారాయి లాంటివి త్రాగి రోగాలకు గురై త్వరగా చనిపోతూవుంటారు. వీరిలో కొందరు అప్పులబాధకు తట్టుకొనలేక ఆత్మహత్య చేసుకొన్నారు. వీరి పిల్లలు కన్నీటితో జీవనము కొనసాగిస్తున్నారు. ఇలాంటి పిల్లలందరు మన యస్.జే.సేవ్స్ ట్రస్తు ట్యూషన్‌లో చదువుచున్నారు.

అయ్యగారు ఈ పిల్లలకు మంచి మంచి కథలద్వారా అనేక మంచి సలహాలు ఇస్తారు.వీరు ఎలా బ్రతకాలి అనే విషయాలు నేర్పుతారు. సమాజములో మంచి మాదిరికరమైన జీవితము జీవించాలని, క్రమశిక్షణతో బ్రతకాలని క్షేమముగా జీవించాలని చెప్పారు.

దీనికి కృతజ్ఞతగా పిల్లలందరు అయ్యగారి కొరకు మంచి పాటలపాడి, డ్యాన్సులు చేశారు. జన్మదినపాటలు పాడారు. అయ్యగారి జన్మదినాన ఎంతో సంతోషించారు.

ఈ పిల్లలందరితో కలసి అయ్యగారు కేక్ కట్ చేసి ప్రేమతో వారందరికి పంచిపెట్టారు. వచ్చినవారందరికి చికెన్ బిర్యాని, కేక్, చాక్లేట్లు, స్వీట్సు, స్నాక్స్ పంచిపెట్టటం జరిగింది.

60 మంది పేద స్త్రీలు, విధవరాండ్రు కూడ వచ్చి ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వీరికి అయ్యగారు ప్రొటీన్ పౌడర్, టానిక్కులు, పంచిపెట్టారు. వయస్సులో పెద్దవారికి మంచి చొక్కాయి, దోవతి ఇవ్వటం జరిగింది.

క్రైస్తవులు, మిషనరీలు ప్రభువు కొరకు శ్రమపడి చనిపోయిన వారి పిల్లలు అనాథలుగా వుంటే మాకు తెలియచేయండి. వారికి మంచి విద్య వసతులు కలిగిస్తాము.

ప్రభువు మిమ్మును దీవించును గాక !

**పేదలసంక్షేమము కొరకు మరియు దిక్కులేని వారి సంక్షేమము కొరకు క్రింది బ్యాంకు నంబరుకు మీ విరాళములను పంపవచ్చును.**

*Bank A/c. Name : S J SAVES TRUST*
*Account No. 019150310875369*
*Bank Name : Tamilnadu Mercantile Bank*
*Branch : Palakarai, Trichy*
*IFSC Code : TMBL 0000019*
*A/c Type : Current*

**పేదలవైద్య సేవ కొరకు మరియు దిక్కులేని వారి వైద్య సేవ కొరకు క్రింది బ్యాంకు నంబర్ కు మీ విరాళములను పంప వచ్చును.**

*Bank A/c. Name : S J SAVES TRUST*
*Account No. 36477148891*
*Bank Name : State Bank of India*
*Branch : Cantonment, Trichy Main Branch*
*IFSC Code : SBIN 0000930*
*A/c Type : Current*

**( As per IT Act, Sec. 80 G, Tax Exemption can be availed. )**




**MALAYALAM WHATSAPP NO.**
**+ 91 94889 32937**

# మిన్యంపల్లిలో డా॥ఆనందస్థిరా గారు తన జన్మదినమును పేదపిల్లలమధ్య జరుపుకొన్నారు.
























# సవొనరోలా
# 1452-1498



ఇటలీ దేశములో వున్న ఫ్లొరెన్స్ పట్టణములో ఒక చర్చి, ప్రజలతో క్రిక్కిరిసి పోతుంది. మందిరము నిండిపోయి కూర్చోటానికి స్థలము లేనందున ప్రజలు రోడ్డుపై నిలువబడాల్సి వస్తుంది. ఎందుకు ఇలా ?

**1452** సం॥ సవొనరోలా ఇటలీ లోని ఫిరార లో జన్మించారు. మందిరములో కూడుకొనిన విస్తారమైన ప్రజలు ఎంతుకలా మందిరానికి వుస్తున్నారంటే ఆయన యొక్క సందేశమును వినటానికే.

ఈయన గారి ప్రసంగాలలో ఏమంత ప్రాముఖ్యత వున్నది అని గమనించి తెలుసుకొంటే మీరు ఆశ్చర్యపోతారు.

పాపమును గురించి ఆయన చేసిన ప్రసంగము ప్రజలహృదయాలలోనికి భయము పుట్టించేలా ఒక భాణము లాగా దూసుకొని పోయింది. అతని శక్తివంతమైన మాటలు దేవుడు వారి హృదయాలను శుద్ధిచేశారు. వాక్యము విన్న తరువాత ఏడ్చుతూ తమ పాపములను ఒప్పుకొని రక్షణానందము తో నింపబడ్డారు.

## వ్యక్తిగత జీవితము.

సవొనరోలా గంటలకొద్ది తన సమాయాన్ని మోకాళ్లపై వుండి ఉపవాసము మరియు ప్రార్ధన చేసేవారు. ఇందును బట్టి ప్రజలను ప్రోత్సహించుచూ వారి కొరకు ఎంతో శ్రద్ధకలిగిన వాడుగా వున్నాడు.

ప్రతి దినము తన మోకాళ్ల మీద, వుంటూ ఉపవాసము మరియు ప్రార్ధనలు చేసేవారు. ఈ విధంగా తన్ను తాను ఉత్తేజపరచుకొని ప్రజలపట్ల లోతైన శ్రద్ధచూపేవాడు. ఈ రోజులలో కూడ చాలా మంది ప్రజలు పాపమును గురించిన ఉపదేశాలు వినటానికి యిష్టపడరు. ఇదే పరిస్థితి ఆ రోజులలో కూడ వుండేది. ఏదిఏమైనప్పటికిని సవొనరోలా తానున్న రాష్ట్రమును మార్చగలిగారు. ఒక పట్టణములో పాపమును గురించి ప్రసంగించి వెళ్ళిపోయిన తరువాత కూడ ప్రజలు పశ్చాతాపముతో ఏడేచవారు.

## సవొనరోలా హతసాక్షిగా మరణించాడు.

సవొనరోలా హతసాక్షి గా మరణించాడు. పరిశుద్ధాత్మ ద్వారా అనేక ప్రవచనములు ఇచ్చారు. పోపు ద్వారా వెలివేయబడినప్పటికిని ఆయన సంఘము యొక్క అవివేకమును గురించి, శిధిలాలగురించి హెచ్చరించాడు.

**1498** సం॥లో అలెగ్జాండర్ అనే పోపు, సవొనరోలా ను సజీవదహనము చేయమని ఆజ్ఞాపించాడు. సవొనరోలా తన అంతమును గురించి ఎరిగిన వాడై, ప్రభువు యొక్క శ్రమలను గురించి ధ్యానించుచూ పరలోకమునకు వెళ్ళారు.



# యస్.జే.సేవ్స్ ట్రస్టు ధర్మకార్యములు

## పేదలసంక్షేమము కొరకు మరియు దిక్కులేని వారి సంక్షేమము కొరకు

- " అందుకు రాజు మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని మీతో చెప్పుచున్నానని వారితో అనును." మత్తయి 24:40
- " నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెను. " మత్తయి 22:39

మన ట్యూషన్ సెంటర్ లో వున్న 300 మంది పిల్లలకు ఏప్రియల్ మాసము 28 వ తేదీ వైష్ణవి మహల్, మన్నంపల్లి లో ట్రేనింగ్ ఇవ్వబడింది. ఈ పిల్లలు వివిధ గ్రామములనుండి వచ్చారు.

ట్యూషన్ సెంటర్‌కు సంబందించిన టీచర్లు, మరియు పిల్లలమధ్య పరిచర్య చేయుచున్న సేవకులు, అక్కడికి వచ్చి ఈ పిల్లలకు నీతి కథలు, పాటలు, డ్యాన్సులు, బొమ్మలాటలు మొదలగునవి చేయించి, వారిని వారు ఎలా కాపాడుకోవాలో, పిల్లలకు తెలియచేయటమైనది. అంతే కాకుండ తల్లిదండ్రులను ఎలా గౌరవించాలి, పెద్దలకు ఎలా మర్యాదనివ్వాలి, దేవునికి ఎలా భయపడాలి అనే సంతగులు తెలియచేయడమైనది.

చివరగా వారికి మంచి భోజనం తో పాటు, కోడికూర, వడ, పాయసం, వడ్డించటం జరిగింది. యస్.జే.సేవ్స్ ట్రస్టు స్థాపకులు ఈ పిల్లలకు మంచి బహుమతులు, స్వీట్స్, స్నాక్స్ మరియు ప్రోటీన్ పౌడర్ ఇచ్చి వారి సంతోషాన్ని చూచి ఎంతో సంతోషించారు.

ఉగ్రవాదముతో కూడిన మరియు అపాయకరమైన ప్రపంచములో పిల్లలను కాపాడుకోవటమే చాలా ప్రాముఖ్యమైన విషయము. అందుచేతనే పలుపేద గ్రామాలకు చెందిన పిల్లలకు ఈ విధమైన తరగతులు నిర్వహించటమైనది. గ్రామాధికారులను మరియు గ్రామ పెద్దలను కూడ ఈ కార్యక్రమాలకు ఆహ్వానించటం జరుగుతున్నది.

వేసవికాలపు సెలవులఅయిపోయి ఇప్పుడు తిరిగి ట్యూషన్ ప్రారంభమైతుంది. మళ్లి పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు, జియోమెట్రిక్ బాక్సులు, పెన్నులు, పెన్‌సిల్‌లు, ఇరేజర్లు, వాటర్ బాటిల్స్ మొదలగునవి ఇవ్వవలసి యున్నది.

సుమారు 500 మంది పిల్లలకు ఒక్కొరికి రూ. 1,000/- వరకు ఖర్చవుతుంది. కావున మీ అందరితో నేను చేసే మనవి ఏమిటంటే, ఈ పేద పిల్లలకు మీ కుటుంబము తరుపున సహాయంచేయండి. మీ కుటుంబం తరుపున ఈ సేవ పరిచర్యకు మీ వంతు సహాయం చేయండి. ఈ పరిచర్యలో మాకు సహాయం చేసే వారి నందరికి ప్రభువు సమృద్ధిని కలుగచేసి దీవించును గాక !



# తరగతులకు హాజరైన పిల్లలకు డా॥ఆనందస్థిరా గారు బహూమానములు ఇచ్చుట













# తన సేవకుని ప్రార్థన ఆలకించి ప్రభువు పోయిన ప్రాణమును తిరిగి ఇచ్చారు.



నా పేరు మంజులదానియేలు, నాకు రెండుసార్లు గర్భస్రావము అయ్యింది, నేనెంతో చింతించాను. ఇట్టి సమయములో 'ప్రేమామయుని పరిచర్య' వారు సెంట్. థామస్ చర్చిలో నిర్వహించిన ప్రార్థనకూడికకు హాజరైయ్యాను. వాక్య పరిచర్య తరువాత డా॥ఆనందస్థిరా అయ్యగారు ప్రార్థన సమయములో ఈ విధంగా ప్రవచించారు "నీ జీవితములో ప్రభువు రెండు అద్భుతాలు చేయబోతున్నారు, ప్రభువు నీకు ఒక మగబిడ్డను ఇస్తారు, అతనికి మెరకిల్ దానియేల్ ( అద్భుత దానియేలు ) అని పేరు పెడతావు " అని ప్రవచించారు. ఆ తరువాత డా॥జేన్ జాషువా గారు కూడ నా కొరకు ఎంతో భారంగా ప్రార్థించారు.

ఆ తరువాత కొద్ది దినములకే గర్భము ధరించాను. ఈసారి నా గర్భములో బిడ్డ చక్కగా ఎదుగుతున్నాడు. అయితే 8వ నెలలో తీవ్రమైన రక్తస్రావం కలిగింది. నన్ను పరీక్షించిన డాక్టర్లు ఆసుపత్రిలో అడ్మిట్ కమ్మనారు. బి.పి క్రమేన పడిపోతుంది, గర్భములో బిడ్డ యొక్క గుండె కొట్టుకోవటం కూడ మెల్లమెల్లగా తగ్గి పోతుంది. డాక్టర్లు వెంటనే ఆపరేషన్ చేసి బిడ్డను వెలుపలికి తీశారు. బిడ్డ బరువు కేవలము 1.4 కేజీలు మాత్రమే, ఆ బిడ్డ 2 రోజులు కోమాలో వున్నాడు. ఈ బిడ్డ బ్రతకడు అని డాక్టర్లు అన్నారు. " బిడ్డకు పేరును కూడ ఇచ్చిన దేవుని యొక్క వాగ్దానము నా వద్ద వున్నది, కావున నా బిడ్డ నిశ్చయంగా బ్రతుకుతాడు, వాడు చావడు. వాడికి ఏ హాని జరుగదు " అని నేనన్నాను. ప్రభువు తన కృపలో నా బిడ్డను బ్రతికించారు. ఇప్పుడు వాడు ఆరోగ్యంగా వున్నాడు. వాగ్దానమిచ్చి నెరవేర్చిన ప్రభువుకు స్తుతులు చెలించుకొనుచున్నాను.నా కొరకు ఎంతో భారంగా ప్రార్థించిన డా॥ఆనందస్థిరా అయ్యగారికి, డా॥ జేన్ జాషువా అక్కగారికి నా వందనాలు తెలియచేసికొనుచున్నాను.

– శ్రీమతి. మంజులదానియేల్

## కుటుంబ ఆశీర్వాద కూడిక. తిరుచ్చి

రండి పాల్గొనండి ఆశీర్వాదములు పొందండి

తేదీ
జూలై మాసము
27 వ తేదీ.

స్థలము: Ministry of Jesus Prayer Center,
10th cross Street, West Extension, Thillai Nagar,
Trichy - 18

సమయం: ఉ॥ 9:30 నుండి మ॥ 2:00 వరకు



దైవ సందేశము అందించు వారు:

డా॥ ఆనంద స్థిరా గారు.

Cell : 94888 45627, 0431-2741922

# వరంగల్ కుటుంబ ఆశీర్వాద కూడిక

**తేదీ : జూలై, 20**
**శనివారము**

సమయము :
ఉ॥ 9:30 గం॥ నుండి మ ॥ 2:00 గం॥ వరకు

స్థలము :
గ్రాండ్ సిటీ హాల్, శంబునిపేట్ జంక్షన్
ఉర్సుకాసీమ్‌బాద్ మైయిన్ రోడ్. వరంగల్. తెలంగాణ

---

## జనగామ్ కుటుంబ ఆశీర్వాద కూడిక

**తేదీ : జూలై, 21**
**(ఆదివారము)**

సమయము :
సా॥ 4:30 గం॥ నుండి రా ॥ 9:00 గం॥ వరకు

స్థలము :
జాబ్లి ఫంక్షన్ హాల్, బస్‌స్టాండ్ వెనుక ప్రక్క
ఏక శిల (నారాయణ) స్కూల్ రోడ్. జనగామ్. తెలంగాణ



వాక్యోపదేశకులు : డా॥ ఆనందస్థిరా గారు
మరియు డా॥ జీన్ జాషువా గారు

Contact for more details 99445 36343 91770 87860